

సంధ్యా భీభత్సం

లలిత కళాతోరణంలో చిత్ర కళా ప్రదర్శనా పీటని ఏర్పాటు చేసారు కళాసాహితీ నిర్వాహకులు!

వర్ధమాన చిత్రకారులనుండి-లబ్ధ ప్రతిష్టులైన వారి వరకూ అన్ని రకాల చిత్రకారుల చిత్రాలనూ ఆ ప్రదర్శనలో పోటీకి పెట్టేరు.

చిత్రాభిమానులు కనులకు విందు చేయించడానికి సాయం సంధ్యా సమయంలో తమ వారితో షికారుకొస్తున్నట్టుగా వస్తున్నారు.

కొన్ని చిత్రాలు చూడగానే యిట్టే ఆకర్షిస్తోన్నాయి. మరికొన్ని చిత్రాలు ఆలోచిస్తోంటే అర్థమవుతోన్నాయి. ఇంకా కొన్ని చిత్రాలు ఏ అర్థాన్నీ అన్వయించుకోడానికి అవకాశం యివ్వకుండా ఆకాశంలోని తారల మల్లే,వాటి వేలుసవలె నిష్ప్రయోజనం అవుతోన్నాయి.

—యిలా భిన్న భిన్న చిత్రాలతో ఆర్ట్ గేలరీ నుండి వుంది.

ఇంకాసేపట్లో చిత్ర కళా ప్రదర్శనలో, విజేతలైన వారి పేర్లు ప్రకటిస్తామని ప్రకటించేరు నిర్వాహకులు.

కలల్నీ, కళల్నీ వెతుక్కుంటున్న కళ్ళు.—తమ అభిరుచికి దరిదాపుల్లోని చిత్రాలకు బహుమతులనిస్తారా, లేక భిన్న రీతిలో గీసిన చిత్రాలకు బహుమతుల నిస్తారా అన్న మీమాంసతో రాబోయే ఫలితాల గురించి ఉత్సుకతతో వినడానికి సిద్ధమయ్యేరు

ఆ ప్రకటన విన్న రాజు, హరిలు మాత్రం తమలో తాము చిరునవ్వులు విసురుకున్నారు.

ఇంతలో మైక్ మళ్ళీ మ్రోగుమంది ముందు—

ఆ కళా సాహితీ సంస్థ స్థాపనకు ఉద్దీపన కలిగించిన ఘటనలను ఏకరువు పెడుతూ, ఆచరణలో ఎదుర్కొంటున్న సమస్యలను (అంటే ఫండ్స్‌లేవని మోషించడం) సుదీర్ఘంగా చెప్పుతూ తమ సంస్థ లక్ష్యాలను చెప్పి- చివరగా పోటీ ఫలితాలను తెలియచేసారు

'మొదటి బహుమతిని ప్రముఖ చిత్రకారులు శ్రీ ధనుంజయగారు చిత్రించిన' సంధ్యా భీభత్సం' అన్న చిత్రానికి యివ్వడం మాకెంతో ఆనందదాయకం'— అని ఆగేరు.

చప్పట్లు మోగేయి.

అంతే. చిత్రాభిమానులు ఖంగుతిన్నారు. తమ దృష్టికి అందనిదానికి బహుమతిరావడం- అదీకాక, బొమ్మ భావం అర్థంకానిదానికి బహుమతి యివ్వడం ఆశ్చర్యం కలిగించింది.

అంతవరకూ నిర్లిప్తంగావున్న ధనుంజయ మైక్‌లో విన్న తన పేరుకు ఉలిక్కిపడ్డాడు. అతని ముఖంలో అమితమైన ఆశ్చర్యం. ఇది జరగడం ఎలా సంభవం అన్నట్టు భృకుటి ముడివడిందాయనకు. తన చెవుల్ని తనే నమ్మలేకపోయేడు ధనుంజయ.

అయితే- ఆ నమ్మలేని నిజం నిజమని తన చుట్టు చేరిన వాళ్ళే నిదర్శనమని తేలిపోయింది. తనకుగల కీర్తికూడా పరిగణనలోకి తీసుకుని వుంటారనుకున్నాడు. అయినా- మొదటి బహుమతి తనకి అందునా ఆ చిత్రానికి ... ఛ.... 'ఆలోచనల ప్రవాహం'లో కొట్టుకుపోతోండగా-

"కంగ్రాట్స్...." అన్నాడు ఓ యిద్దరమ్మాయిలు ధనుంజయ దగ్గరకు వస్తూ, చిరునవ్వులు చిందిస్తూ.

"థాంక్స్...." అన్నాడు ధనుంజయ చాలా మొహమాటంగా.

అందుకు కారణాలు లేకపోలేదు.

అయిదురోజుల క్రితం—

ఇదే చిత్రకళాప్రదర్శన పోటీకోసం ఓ చక్కటి చిత్రం గీద్దామన్న ఆలోచన రాగా గీయడానికిగాను బాగా ఆలోచించేడు. ఎన్నెన్నో గజిబిజి భావాలు మనసులో మెదులుతున్నాయే

తప్ప- స్పష్టమైన, నిర్దుష్టమైన రూపంలో కనిపించి, బొమ్మకి రూపురేఖలు గీసి, రంగద్దే వరకూ తీసుకువెళ్ళలేకపోయేయి.

అందుకోసం తెగ ఆలోచించేడు. అయినా, మనసు కేంద్రీకృతం కావడంలేదు. మధన పడ్డాడు. ఏకాగ్రతకోసం తపనపడ్డాడు. ఎందుకో అసహనం- పోటీ గడువు దగ్గిరపడుతున్నకొద్దీ టెన్షన్ పెరిగి చింకూ, పింకూ ఎక్కువై పిచ్చెక్కిస్తోంది.

సరిగ్గా అలా ఆలోచిస్తోన్న సమయంలో- రాజు, హరి వచ్చేరు.

వాళ్ళిద్దరూ తన శిష్యులు. అంతకుమించి ఆత్మీయులు. పోటీకి బొమ్మ వేయడానికి తనను ఏకాంతంగా వదిలేయాలని రెండ్రోజులుగా ఇంటికి రాలేదు. ఇప్పుడైనా వచ్చివుండేవాళ్ళు కాదు. అయితే, ఈరోజే పోటీకి ఎంట్రీ పంపడం ఆఖరు తేదీ కనుక, బొమ్మ తీసుకువెళ్ళడానికే వచ్చివుంటారు- అనుకున్నాడు.

అయితే- తన సీరియస్ ముఖం చూసి బొమ్మ అడగడానికి జంకుతున్నట్టనిపించింది. ఆ విషయాన్ని వాళ్ళు మింగుతున్న గుటకలే చెప్తున్నాయి. అలాగే, తను యింకా బొమ్మ పూర్తి చేయలేదు- అని చెప్పడం సిగ్గనిపించే విషయం. తన శిష్యుల ముందు తను నిస్సహాయంగా నిలుచునే సమయం ఆసన్నం కాబోతోంది. అదే తనకి నామోషీగా వుంది. అందుకే లోలోన మధనపడ్డాడు. అప్పుడు మింగలేక, కక్కలేక పడుతున్న ఆవస్థ తనది.

సరిగ్గా అలాంటప్పుడు-

రాజు స్టాండుకి వున్న కొత్త బొమ్మచూసేడు. అతని కళ్ళు దానిమీద పడగానే తను తల దించుకున్నాడు సిగ్గుతో

రాజు - హరిని పిలిచి చూపించేడు.

"గురూగారూ- చెప్పరేం-" అర్థాడు దాన్ని చూస్తూ.

ఏదో చెప్పాలని తన పెదవులు కదిలేయి.

"ఎప్పుడు వేసారు?"

ప్రశ్నించండి చూద్దాం

ఈ క్రింద కొన్ని ప్రశ్నలకి సమాధానాలు ఇస్తున్నాం. సమాధానం చదివితే నవ్వు రాదు. కానీ, ఎలా ప్రశ్నిస్తే ఆ ప్రశ్న ఈ సమాధానం కలిసి నవ్వు తెప్పిస్తాయి? ఆలోచించి ఆ ప్రశ్నలను మాకు కార్డుపై రాసి పంపండి.

ప్రశ్నలు పంపాల్సిన సమాధానాలు:

1 వాహన యోగం 2 అర్థరాత్రి
3 ఇన్‌స్పిరేషన్

పైసమాధానాలకి ప్రశ్నలు వేటనే మాకు అందేలా పోస్టు కార్డు మీద మీ చిరునామాతో పంపండి.

39వ సంచికలో సమాధానాలతో ఎన్నికైన ప్రశ్నలు

ప్ర: హార్ట్ ఎటాక్ వున్న వాళ్ళకు ఏం పంపకూడదు?

జ: మొదటి బహుమతి

-జి. వి. శశాంకధర, అంతపురం

ప్ర: గత స్మృతులను గుర్తుకు తెస్తూ ముసలి వాడికి సయితం మూడ్ తెప్పించేది?

జ: వెన్నెలరేయి

-తాటిపర్తి బాలకృష్ణారెడ్డి, కోటపాడు

ప్ర: మిష్టర్ కాష్మోరాకు గిట్టనిది

జ: వెన్నెలరేయి

-కీర్తి కిష్టయ్య, లక్ష్మీదేవిపల్లి

ప్ర: భార్యకు బదులు ప్రియురాలు ప్రక్కనుంటే - అమావాస్య అయినా అదీ?

జ: వెన్నెలరేయి

-గున్నాల పాండురంగం, సదాశివపేట

ప్ర: గయ్యాళి భార్యకు అక్కరలేనిది?

జ: లౌడ్‌స్పీకర్

-కుడికాల సూర్యనారాయణ, ఇల్లందు

"పోటీకి తీసుకెళ్తాం...."

—అన్నారు ఒకరి తర్వాత ఒకరు ఉత్సాహంగా.

తను వారి చపోయేడు. వాళ్ళ అభ్యర్థనకు వ్యతిరేకంగా నోరు విప్పలేకపోయేడు.

అంతే

దాన్ని వారు చేతుల్లోకి తీసుకున్నారు.

"భావం ఒక పట్టాన అర్థంకావడంలేదు.... ఏం పేరు పెడుతున్నాం" అన్నాడు రాజు.

"తెల్లని ఆకాశంమీద రుధిరం చిందినట్టుంది" అన్నాడు హరి కవితాత్మకంగా.

తను మౌనంలో ఆలోచిస్తోన్నాడు.

"దీని పేరు చెప్పేరు కారు....?"

-యిద్దరూ ఒకేసారి అన్నారు.

తను చెప్పింతర్వాత- వాళ్ళు వెళ్ళిపోయేరు. తీసుకెళ్తోన్న బొమ్మకేసి చూస్తూండిపోయేడు తను

నిన్న-

బొమ్మ వేయడానికి ఎప్పుడూ తనింత టైమ్ తీసుకోలేదు. ఆ భావం మనసులోకి వచ్చినప్పుడల్లా మరింత బాధకు గురిఅవుతున్నాడు తను.

ఎంత ప్రయత్నించినా ఒక కొలిక్కిరావడం లేదు.

ఇంతలో- ఓ సంఘటన జరిగింది. అది యింత మంచి ఫలితాన్నిస్తుందని ఆరోజు తను ఊహించలేదు.

అప్పుడే-

సంధ్య కాఫీ కప్పుతో వచ్చింది.

తను జుట్టు పీక్కుంటున్న సమయంలో ఆపద్బాంధవిలా వచ్చిన సంధ్య వైపు చూసేడు చిరునవ్వులు చిందిస్తూ.

సంధ్య నవ్వుతూ కప్పు చేతికిచ్చింది.

"థేంక్స్- తల వేడెక్కిపోతోంది" అన్నాడు తను ముసిముసిగా భార్య ముఖంలోకి చూస్తూ.

తను హాపీమూడ్‌లో ఉన్నానని గ్రహించి- అచిరకాలంగావున్న తన కోరికను చెప్పాలను

కుంది సంధ్య. అనుకున్న క్షణమే ఆలస్యం చేయక చెప్పేసింది.

అంతే. అప్పటివరకూ నవ్వులు చిందించిన తన ముఖం కందిపోయింది. తను బొమ్మ వేయడానికి తల పగులగొట్టుకుంటుంటే- గడువు దగ్గరపడుతున్నకొద్దీ అసహనం పెరుగుతోంటే- ఎంత అందంగా ఆడుగుతోంది- "తన బొమ్మ వేసిపెట్టరూ"- అని. తనకు కంపరంఎక్కింది; చిర్రెత్తుకొచ్చింది. ఎంత ఆపుకుందామన్నా కోపాన్ని ఆపుకోలేకపోయేడు తను. కప్పును నేలకేసి కొట్టాడు.

కప్పు పగిలింది. వేడి పొగలు కక్కే కాఫీ సంధ్య కాళ్ళమీదికి చిందడంతో మండివుంటుంది.

"తన బొమ్మ వేయని ఆ పాలమీగడలాంటి తెల్లకాన్వాసు బోర్డు అలా ఎందుకుండాలి" అనుకున్నట్టుంది.

ఆనుకోవడం తడవుగా చేతిలోకి అక్కడున్న ఎర్ర బుడ్డిని ఆయుధంగా తీసుకుని ఆ కాన్వాసు మీదికి గిరాటేసింది- చేతిబలంకొద్దీ;

అంతే అంతే జరిగింది.

సంధ్య ముఖం ఎలా కోపంతో ఎర్రగా పడమటి సంధ్యలా వుందో సరిగ్గా అలాగే తను విసిరిన సీసా పగిలి చిద్రంగా, చిత్రంగా చిందిన రుధిర సిందూరంలా వుంది!

ఆదీ జరిగింది.

ధనుంజయ వాస్తవంలోకి వచ్చేడు.

"ఇంతకీ మీ చిత్రాలకు ఇన్‌స్పిరేషన్ ఎవరు" యిందాకటి అమ్మాయి అడుగుతోంది.

వెంటనే సర్దుకుని ధనుంజయ అన్నాడు-

"ప్రతి మగాడి విజయం వెనుక ఓ స్త్రీ వుంటుందంటారు. ఈ నా బహుమతి వెనుక పరోక్షంగా నా భార్యుంది. ఆమె పేరు సంధ్య"

—యన్నం రెడ్డి వెంకటరెడ్డి
(మూవీ అసోసియేటెడ్ డైరెక్టర్)
18, I లేన్, II మెయిన్ రోడ్,
ట్రస్ట్‌పురం, మద్రాస్ - 600 024

భాషతో భేటీ

1 "లోచనా లోచనా స్రవంతి" లో వున్న దుర్మార్గం?
2 "జ్వరమొస్తే ముఖ్యమంత్ర పసుపు పెడ్తారు
3 సెంటిమెంట్ పరిమళం

-రెడ్డి, శివనాగేశ్వరరావు, మాచర్ల

4 నవలలో చేపలు పట్టేది
5 రాంబో హీరోలోని మెటల్

కె. సురేష్‌బాబు, రావికాంప్

భాషతో భేటీ జవాబులు: